క్లుప్తంగా...

కరెంటు ఉండని ప్రాంతాలు

మేడ్చల్‌రూరల్: ఐడీఏ మేడ్చల్ 33/11 కేవీ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు ఫీడర్ల పరిధిలో ఆదివారం విద్యుత్ అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ తెలిపారు. ఎల్‌వీ-2, 3 ఫీడర్ల పరిధిలోని పలు 11కేవీ ఫీడర్ల పరిధిలో మరమ్మతుల కారణంగా ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని మేడ్చల్ పారిశ్రామికవాడలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా జన్మదిన వేడుకలు



గజమాలతో సత్కరిస్తున్న మంత్రి మల్లారెడ్డి

ఘట్‌కేసర్: అవుషాపూర్‌లో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మంత్రి మల్లారెడ్డి, మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ భద్రారెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అన్నోజిగూడ హెల్త్ సెంటర్‌కు క్వాలిటీ సర్టిఫికేషన్

పోచారం: అన్నోజిగూడలోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌కు జాతీయ ఆరోగ్య మిషనర్ నుంచి క్వాలిటీ సర్టిఫికేషన్ వచ్చింది. ఈనెల 10వ తేదీన జరిపిన క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా ఎన్‌క్వాష్ (నేషనల్ క్వాలిటీ అష్యురెన్స్ స్టాండర్డ్స్) సర్టిఫికేట్ లభించింది. హెల్త్ సెంటర్‌కు జాతీయ స్థాయి గుర్తింపు రావటం పట్ల వైద్య బృందంతో పాటు మున్సిపల్ పాలకవర్గం హర్షం వ్యక్తం చేసింది.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

బోడుప్పల్: బోడుప్పల్‌కు చెందిన రాపోలు రామస్వామి అనారోగ్యానికి గురి కావడంతో ఆయనకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.లక్ష చెక్కును శనివారం మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చీరాల నర్సింహ, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, నాయకులు కొత్త చక్రపాణిగౌడ్, కాటపల్లి రాంచంద్రారెడ్డి, మీసాల యాదగిరి, రాసాల మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా మొక్కలు, పక్షిగూళ్ల పంపిణీ

కాప్రా: పర్యావరణ, పక్షుల ప్రేమికుడు నంబూరి కృష్ణంరాజు ఆదివారం ఉచితంగా మొక్కలు, పక్షిగూళ్ల పంపిణీ చేయనున్నారు. సొంత ఖర్చులతో మొక్కలు పెంచి, పక్షిగూళ్ల తయారు చేయించి ఉచితంగా పంపిణీ చేస్తుంటాడు. మారేడు, ఉసిరి, నేరేడు, పనస వంటి మొదలైన పండ్ల మొక్కలతో పాటు పక్షిగూళ్లను కూడా ఉచితంగా పంపిణీ చేస్తానని తెలిపారు. కాప్రా హైటెన్షన్ లైన్ ఈశ్వరిపురి కాలనీలో తన నివాసం వద్దకు వచ్చి తీసుకోవాలని తెలిపారు. ఫోన్: 99891 83004.

అందరి భాగస్వామ్యంతో సుందరమైన ఆలయం

బోడుప్పల్: ఆలయ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి పిలుపునిచ్చారు. బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని దాసాంజనేయ దేవాలయం పునర్నిర్మాణం కోసం పలువురు కార్పొరేటర్లు విరాళాలు అందజేశారు. చీరాల నర్సింహ రూ.2,01,116 లక్షలు, జనిగే మహేందర్‌యాదవ్ రూ.2,01,116, కాటపల్లి లతా రాంచంద్రారెడ్డి రూ.2,01,116, సింగిరెడ్డి పద్మారెడ్డి రూ.2,01,116, బొమ్మక్ సుగుణ బాలయ్య రూ.2,01,116, గుర్రాల రమా వెంకటేశ్‌యాదవ్ రూ.2,01,116, పులకండ్ల హేమలతా జంగారెడ్డి రూ.2,01,116, సామల పవన్ రెడ్డి రూ.2,01,116, కుంభం కిరణ్‌కుమార్‌రెడ్డి రూ.1,01,116, బింగి జంగయ్యయాదవ్ రూ.1,01,116లను విరాళంగా అందజేసినట్లు వారు వెల్లడించారు. బోడుప్పల్ నగర ప్రజల అభీష్టం మేరకు సుందరమైన ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు వెల్లడించారు.

వృద్ధురాలు అదృశ్యం



పోచమ్మ(ఫైల్)

జవహర్‌నగర్: వృద్ధురాలు అదృశ్యమైన ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. దమ్మాయిగూడ అయ్యప్ప కాలనీలో కంచుగంటి పోచమ్మ(75) కుటుంబ సభ్యులతో కలిసి ఉంటోంది. శుక్రవారం పోచమ్మ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. పలుచోట్ల వెతికినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మేడ్చల్‌లో అలుగులు పోస్తున్న చెరువు అందాలను తిలకిస్తున్న ప్రజలు



మేడ్చల్ చెరువు వద్ద సందర్శకుల సందడి



అలుగులు పారె..
ఆనందం వెల్లివిరిసే..

- నియోజకవర్గంలో నిండు కుండల్లా చెరువులు
- సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు, ప్రజలు
- పెద్దఎత్తున పెరిగిన భూగర్భ జలాలు
- సరదాగా గడుపుతున్న పర్యాటకులు

నిండుకుండలా శామీర్‌పేట్ పెద్ద చెరువు





పూడూర్ ఎర్ర చెరువు వద్ద సందర్శకుల సందడి



అలుగులు పారుతున్న మేడ్చల్ చెరువు



మేడ్చల్ చెరువు అలువు వద్ద చేపల వేటలో మత్స్యకారులు, ప్రజలు

మేడ్చల్‌రూరల్: ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు మేడ్చల్ నియోజకవర్గంలోని చెరువులు, వాగులు అలుగులు పారి నిండు కుండలా మారాయి. జలకళ సంతరించుకోవడంతో ప్రజలు ఆ ప్రాంతాలకు వెళ్లి సందడి చేశారు. పిల్లలకు సెలవులు కావడంతో కుటుంబాలతో కలిసి వెళ్లి సెల్ఫీలు తీసుకుంటూ సంతోషంగా గడిపారు. మేడ్చల్‌లో 125 చెరువులు, కుంటలు ఉండగా వారంలో రోజులుగా కురిసిన భారీ వర్షాలతో పూర్తిగా నిండాయి. ఉమ్మడి శామీర్‌పేట్ మండలంలో 172 చెరువులు ఉండగా చెరువులు అలుగులు పోశాయి. కీసరలో 12 చెరువులు, జవహర్‌నగర్‌లో 5, ఘట్‌కేసర్‌లో 30, పోచారంలో 6 చెరువులు నిండాయి.

అలుగులు పారుతున్న చెరువులు..

మేడ్చల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని చెరువులు మూడేళ్లుగా అలుగులు పారాయి. ప్రతి ఏటా భారీ వర్షాల కారణంగా చెరువులు నిండాయి. శామీర్‌పేట్, మేడ్చల్ పెద్ద చెరువు, డబిల్‌పూర్ చెరువులు రెండేళ్ల కిత్రం అలుగులు పారగా ఈ ఏడాది వర్షా కాలం పూర్తి కాకముందే జూలైలోనే అలుగులు పారడం విశేషం. చెరువులు నిండటంతో ప్రజలు, రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన భూగర్భ జలాలు..

భారీ వర్షాలతో భూగర్భ జలాలు పెరిగాయి. పంట పొలాల వద్ద ఉన్న బోర్లలో నీరు పెరిగింది. మేడ్చల్, పలు మున్సిపాలిటీల్లో భూగర్భ జలాలు పెరగడంతో ఇళ్లలోని బోర్లలో నీటి ఇబ్బందులు తొలిగాయి. ఈ వేసవి కాలంలో నీటి ఎద్దడి ఉండకపోవచ్చని ప్రజలు అంటున్నారు.

పర్యాటకుల సందడి..

శామీర్‌పేట్, మేడ్చల్ పెద్ద చెరువులు అలుగులు పారడంతో చెరువు అందాలను తిలకించేందుకు పర్యాటకులు పెద్ద ఎత్తున చెరువుల వద్దకు చేరుకుంటున్నారు. గ్రామాల్లో చెరువులు నిండి అలుగులు పోయగా వాగులు నీటితో కళకళలాడుతూ జలపాతంలా ప్రజలకు కనువిందు చేస్తున్నాయి. చెరువులు నిండుకుండలా మారడంతో వాగులు పొంగిపొర్లుతున్నాయి. వాటిని చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. అలుగులు పారి మూడు రోజులు గడుస్తున్నా ప్రజలు తమ తీరిక సమయంలో చెరువులు, వాగుల వద్దకు కుటుంబ సమేతంగా మిత్రులతో కలిసి వెళ్లి సరదాగా గడుపుతున్నారు. ఉద్యోగాలు చేసుకునే వారు సాయంత్రం సమయంలో మేడ్చల్ పెద్ద చెరువు వద్దకు చేరుకుని కాలక్షేపం చేస్తున్నారు. చెరువుల వద్ద పెద్ద ఎత్తున మత్స్యకారులు చేపల పట్టి విక్రయిస్తూ ఉపాధి పొందుతుండగా, సామాన్యులు సైతం చేపలు వేట సాగిస్తున్నారు.

“ఎంతో ఆనందంగా ఉంది



పూడూర్ గ్రామంలోని ఎర్ర చెరువులు ఐదేళ్లుగా అలుగులు పారడం తనకు, గ్రామస్తులకు చాలా సంతోషంగా ఉంది. తాను సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రతీ సంవత్సరం పెద్ద చెరువు అలుగు పోయడం అదృష్టంగా భావిస్తున్నాను. మండలంలోని అన్ని చెరువులు నిండు కుండలా మారడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా చెరువులు నిండాలని కోరుకుంటున్నా.

- బాబుయాదవ్, సర్పంచ్, పూడూర్

చీర్యాల నాట్కాన్ చెరువు వద్ద పూజలు

కీసర: ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మండలంలోని వివిధ గ్రామాల్లో చెరువులు పూర్తిగా నిండి అలుగులు పారుతున్నాయి. రాంపల్లి దాయర రాఫర్‌ఖాన్ చెరువు, కీసర పెద్దమ్మచెరువు, చీర్యాల నాట్కాన్ చెరువు, నాగారంలోని అన్నరాయిని చెరువు, రాంపల్లి పాతచెరువు, గోధుమకుంట చెరువు, రాంపల్లి చెరువులు పూర్తిగా నిండి అలుగులు పారుతున్నాయి. చీర్యాల శ్రీలక్ష్మీనృసింహ దేవాలయం ఎదురుగా ఉన్న నాట్కాన్ చెరువు పూర్తిగా నిండి అలుగు పారుతుండటంతో లక్ష్మీనృసింహ దేవాలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ఎంపీపీ ఇందిరాలక్ష్మీనారాయణచేత వేదపండితులు చెరువుకు గంగాపూజలు నిర్వహించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



ఘట్‌కేసర్: కొర్రెముల్ గ్రామానికి చెందిన మానసకు సీఎంఆర్ఎఫ్ చెక్కును మంత్రి మల్లారెడ్డి శనివారం అందజేశారు. గ్రామానికి చెందిన మానస అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందగా సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆమె భర్తకు అందజేశారు. ఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, కీసరగుట్ట మాజీ డైరెక్టర్ మహేంద్రాచారి, శివకృష్ణ పాల్గొన్నారు.

అదుపు తప్పి బోల్తాపడిన కెమికల్ లారీ

శామీర్‌పేట్: అదుపు తప్పి కెమికల్ లారీ బోల్తాపడిన ఘటన శనివారం మూడుచింతలపల్లి మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. రామగుండం నుంచి ఓ లారీ కెమికల్ పౌడర్ లోడ్‌తో మూడుచింతలపల్లిలోని పైపుల కంపెనీకి బయలుదేరింది. ఈ క్రమంలో శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధి మూడుచింతలపల్లి మండలం పోతారం గ్రామ పరిధిలోకి రాగానే అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి, పక్కనే ఉన్న నీటి కాలువలో పడిపోయింది. ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

వరద ముంపు సమస్యను పరిష్కరిస్తాం



నాగారంలో పర్యటిస్తున్న మంత్రి మల్లారెడ్డి తదితరులు

– మంత్రి మల్లారెడ్డి

కీసర: నాగారం మున్సిపాలిటీలో వరద ముంపు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి మల్లారెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని వరద ముంపు కాలనీల్లో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన పర్యటించారు. వరద ముంపు కాలనీల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, దెబ్బతిన్న కాలనీల రహదారులను పరిశీలించారు. అనంతరం వివిధ కాలనీల అధ్యక్షులు, జేఏసీ నేతలతో మాట్లాడి వర్షాలతో కలుగుతున్న ఇబ్బందులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ నాగారంలో వరద సమస్యను పరిష్కరించేందుకు ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి పనులు చేపడతామని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, కమిషనర్ రాజేంద్రకుమార్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ వెల్ఫేర్ అసోషియేషన్‌కు సహకరిస్తాం

కీసర: నాగారం క్రిస్టియన్ వెల్ఫేర్ అసోషియేషన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పరిశుద్ధ గ్రంథం బైబిల్‌ను అందజేశారు. కార్యక్రమంలో రెవరెండ్ ఎం డాక్టర్ జైరాజు, జె.వి.రావు, రెవరెండ్ అహరో, పాస్టర్స్ ఏ.నరేష్, డేవిడ్‌రాజు, బ్రదర్ ప్రసాద్, శ్యామ్, మున్సిపల్ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. క్రిస్టియన్ వెల్ఫేర్ అసోషియేషన్‌కు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం



మేడ్చల్‌రూరల్: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో శనివారం డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయి. మేడ్చల్ పట్టణంలోని 15వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ దీపికా నర్సింహరెడ్డి, కౌన్సిలర్ జంగా హరికృష్ణ యాదవ్ అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించగా, పలు కాలనీల్లో డ్రైనేజీ మరమ్మతులు చేపట్టారు. అత్వెల్లిలోని 3వ వార్డులో స్థానిక కౌన్సిలర్ దేవ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఆయా వార్డుల నాయకులు పాల్గొన్నారు.

మల్లారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు

ఘట్‌కేసర్: మున్సిపాలిటీలో మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్, బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి భద్రారెడ్డి, వైస్ చైర్మన్ మాధవరెడ్డితో కలిసి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ముదిరాజ్‌ల పెద్దమ్మ అమ్మవారి ఆలయం, బంగారు పోచమ్మ, వీర బ్రహ్మేంద్రస్వామి, రేణుకా ఎల్లమ్మ, ఎర్ర పోచమ్మ, నల్ల పోచమ్మ, కాటమయ్య ఆలయాలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్, శ్మశానవాటికకు బీటీ రోడ్డు పనులకు మల్లారెడ్డి ట్రస్ట్ సొంత నిధులతో అభివృద్ధి చేస్తామని భద్రారెడ్డి అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు రమాదేవి, మల్లేష్, ఆంజనేయులుగౌడ్, నర్సింగ్‌రావు, ఎఫ్ఎస్‌సీఎస్ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నరేశ్‌ముదిరాజ్, ఉపాధ్యక్షుడు సంజీవముదిరాజ్, మాజీ అధ్యక్షుడు ఆంజనేయులుముదిరాజ్, నరేశ్, పోచయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.



ముదిరాజ్‌ల పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, భద్రారెడ్డి

ముస్లింలకు కమ్యూనిటీ హాల్ నిర్మిస్తాం



కమ్యూనిటీ హాల్ ఏర్పాటును పరిశీలిస్తున్న మహేందర్‌రెడ్డి, నాయకులు

మేడ్చల్: మేడ్చల్ పట్టణంలోని ముస్లింలకు సాధ్యమైనంత త్వరగా కమ్యూనిటీ హాల్‌ను నిర్మించి ఇస్తామని బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మంత్రి తనయుడు మహేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం మొహర్రం వేడుకల్లో పాల్గొన్న ఆయన అనంతరం పట్టణంలోని సర్వే నెంబర్-8లోని 37 గుంటల వక్ఫ్‌బోర్డు స్థలంలో మంత్రి మల్లారెడ్డి తన సొంత నిధులతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల విజ్ఞప్తి మేరకు రూ.10 లక్షలతో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయుస్తున్నట్లు తెలిపారు. శేఖర్‌గౌడ్, నర్సింహారెడ్డి, లాయక్ అలీ, ఆరీఫ్, మహబూబ్ అలీ, అబేద్, ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లికి ముదిరాజ్‌ల బోనాలు



అంకుషాపూర్‌లో పెద్దమ్మ తల్లి బోనాలతో..



అంకుషాపూర్‌లో బోనాలతో పెద్దమ్మ తల్లి ఆలయానికి బయలుదేరిన భక్తులు

ఘట్‌కేసర్: ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి బోనాలు అంకుషాపూర్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. వేప ఆకులు, పసుపు, కుంకుమతో బోనాలను అందంగా అలంకరించి అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనాలు, నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. డప్పులు, బ్యాండ్ మేళాలకు అనుగుణంగా శివసత్తుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

శరవేగంగా అభివృద్ధి పనులు



ఎదులాబాద్‌లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

ఘట్‌కేసర్: ఇచ్చిన హామీ మేరకు గ్రామాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని మంత్రి మల్లారెడ్డి అన్నారు. శనివారం ఎదులాబాద్, అంకుషాపూర్‌లో ఆయన పాదయాత్ర చేసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సొంత డబ్బులతో సీసీ రోడ్లు, కుల సంఘాలు, ఆలయాల అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచులు జలజ, వెంకటేశ్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచులు లింగేశ్వర్, బాలమణి, మాజీ ఎంపీటీసీలు కుమార్‌ముదిరాజ్, రవి, మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, మంకయ్య, లక్ష్మణ్, బీఆర్ఎస్ నేతలు రమేశ్, శ్రీనివాస్‌గౌడ్, శంకర్, చిరంజీవి ముదిరాజ్, బాల్‌రాజ్‌ముదిరాజ్, రాజుముదిరాజ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం

మేడ్చల్: త్యాగానికి ప్రతీక అయిన మొహర్రంను శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పలువురు మొక్కులు చెల్లించుకున్నారు. పీర్లకు దట్టీలు సమర్పించి గ్రామాల్లో ఊరేగించారు. కులమతాలకు అతీతంగా ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అసైదులా ఆటలు ఆడారు.



ఎల్లంపేట్‌లో..



రావల్‌కోల్‌లో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్‌యాదవ్, నాయకులు



కాంగ్రెస్ కౌన్సిలర్, నాయకులు



కీసరలో వైస్ ఎంపీపీ సత్తిరెడ్డి తదితరులు



మేడ్చల్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి నాయకులు



మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, కౌన్సిలర్ కొడె మహేశ్